నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సోమవారం
24 మార్చి
2025
పేజీలు 8

గుంటూరు
పల్నాడు



## 175 నియోజక వర్గాల్లో
# 100 పడకల ఆసుపత్రులు

**వైద్య ఆరోగ్య శాఖ.మంత్రి సత్య కుమార్ యాదవ్**
**పేదల పక్షపాతి కన్నా : మంత్రి వెల్లడి**

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** చంద్రబాబు నాయకత్వంలో 175నియోజకవర్గలలో 100పడకల ఆసుపత్రులు నిర్మిస్తామని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్తి కుమార్ యాదవ్ అన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పేదల పక్షపాతన్నారు. ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో అప్ గ్రేడేషన్ లో భాగంగా 100 పడకల హాస్పిటల్ భవనాన్ని ఆదివారం ప్రారంభించారు. ఆరోగ్య శాఖామంత్రి కి ఘన స్వాగతం పలికారు ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబులు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ



ప్రభుత్వ ఆసుపత్రులలో పేదలకు కార్పోరేట్ స్థాయి వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నామన్నరు. ఏరియా ఆసుపత్రిలో వంద పడకలతోపాటు అన్ని వసతులు వున్నాయాన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి కోసం స్థానిక శాసన సభ్యులు కన్నా లక్ష్మినారాయణ ప్రతిక్షణం తపిస్తున్నారాన్నారు.కన్నా పేదల పక్ష పాతి అందుకే అన్నిసార్లు గెలుసరని తెలిపారు.ప్రస్తుతం ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగాలేదని త్వరలో సిబ్బంది కొరతని నియామకాల ద్వారా అధిగమిస్తామన్నారు. గత ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం గాలికి వదిలేసిందని ఎద్దేవా చేశారు.వైసీపీ ప్రభుత్వం 6500కోట్ల రూపాయలు అప్పులు చేసి తల మీద పెట్టి వెళ్ళిందన్నారు.ప్రభుత్వంలో అన్ని శాఖలు అప్పుల్లో కురుకుపోయి ఉన్నాయని చెప్పారు. గతంలో ఇక్కడ పని చేసిన మంత్రి చాలా బిజీ బిజిగా పనులు చేశాడని, పేదలకు నాణ్యమైన వైద్యం కోసం అన్ని నియోజకవర్గల్లో 100పడకల ఆసుపత్రిలు నిర్మిస్తామన్నారు. గత ప్రభుత్వం ఎన్ఆర్జిఎస్ నిధులు దూర్వినియోగం చేసిందని తెలిపారు. క్యాన్సర్ భాధితుల కోసం మెరుగైన వైద్య సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. దేశంలో ఏ రాష్ట్రములో లేని విధంగా వైద్యం అందిస్తున్నామని చెప్పారు.



# రూ. 4.19 కోట్లతో హై లెవెల్ వంతెన నిర్మాణం

- శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రి నాదెండ్ల, కేంద్రమంత్రి పెమ్మసాని, ఆలపాటి రాజా
- 20 వేల మందికి ప్రయోజనం
- 2025-26 సంవత్సరానికి రూ. 97.60 కోట్ల నిధులు మంజూరు

**తెనాలి, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గంలోని కొల్లిపరలో కృష్ణా కరకట్ట మీదుగా కృష్ణా-వెస్ట్ కాలువ పై రూ. 4.19 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న హై లెవెల్ వంతెన పనులకు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అలపాటి రాజేంద్రప్రసాద్, కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఈ వంతెన నిర్మాణం వల్ల సుమారు 20 వేల మంది ప్రజలకు ప్రయోజనం కలుగు తుందని, అందరూ సురక్షితంగా, సౌకర్యవంతంగా ప్రయాణించగలుగుతారని తెలిపారు. పట్టణాలు, పల్లెలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో నిధులు సమకూర్చి, ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామని చెప్పారు. అలాగే, 2025-26 సంవత్సరానికి తెనాలి నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ. 97.60 కోట్ల నిధులు మంజూరైనట్లు వెల్లడించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దాలని కృతనిశ్చయంతో పనిచేస్తున్నామని తెలిపారు. కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ, తెనాలి నియోజకవర్గ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యంగా మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం మ్యాచింగ్ ఫండ్ ఇవ్వలేక వదిలేసిన ఈ వంతెన ప్రాజెక్టును, కూటమి ప్రభుత్వం కేంద్ర సహకారంతో మంజూరు చేయించుకోవడమే కాకుండా, నిధులు కేటాయించగలిగిందన్నారు. తెనాలి నియోజక వర్గంలో నరేగా నిధులు తక్కువగా మంజూరయ్యాయని, అయితే మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేక కృషితో మరో రూ. 10 కోట్ల అదనపు నిధులను సాధించారని చెప్పారు. కేవలం 9 నెలల వ్యవధిలోనే నియోజక వర్గానికి రూ. 36 కోట్ల నిధులను తీసుకురావడంలో మంత్రి విజయం సాధించారని ప్రశంసించారు. అంతేగాక, త్వరలోనే రైతులకు ఉపయోగపడే డొంక రోడ్లకు నిధులు కేటాయించి, నిర్మాణ పనులను వేగవంతం చేయనున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ అలపాటి రాజేంద్రప్రసాద్ ప్రసంగించారు. కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# క్రికెట్ బెట్టింగులు నిర్వహిస్తే కఠిన చర్యలు

**పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు**

**పల్నాడు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్**

పల్నాడు జిల్లా వ్యాప్తంగా క్రికెట్ బెట్టింగ్ పాల్పడుతున్న వారిపై ప్రత్యేక నిఘా పెడుతున్నాం. గతంలో బెట్టింగులకు పాల్పడిన పాత నేరస్తుల వివరాలను సేకరించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వారి పై నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదివారం తెలిపారు.ఆన్ లైన్ ద్వారా బెట్టింగ్ కు పాల్పడినా, గుంపులు గుంపులుగా కూర్చుని సెల్ చూస్తూ బెట్టింగ్స్ వేస్తున్న అలాంటి వారి పై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.కుటుంబ సభ్యులు తమ బిడ్డలు కానీ, తమ భర్తలు కానీ క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్నారని సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు వచ్చి ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు.క్రికెట్ బెట్టింగ్ వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.అంతేకాకుండా క్రికెట్ బెట్టింగ్ లో డబ్బులు పోగొట్టుకుని అనేక మంది సూసైడ్ చేసుకుంటున్నారని, ఇబ్బందులు పడుతున్నారని తల్లిదండ్రులు గుర్తించాలి. క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారు సమాచారం ఎవరిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. డయల్ 100 / 112కు సమాచారం అందించవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

## ఎస్సీ వర్గీకరణపై జగన్ తన వైఖరి స్పష్టం చేయాలి



**తెనాలి, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వర్గీకరణకు అనుకూలమా వ్యతిరేకమా స్పష్టం చేయాల్సిన అవసరం ఉందని టిడిపి గుంటూరు జిల్లా ఎస్.సి సెల్ మాజీ అధ్యక్షుడు సౌపాటి కిరణ్ నిలదీశారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఎస్.సి వర్గీకరణను స్వాగతిస్తూ ఆ పార్టీ దళిత నేతలు ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాసన మండలిలో వర్గీకరణ బిల్లు పాస్ కాకుండా మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆటలు ఆడుతున్నారని ఆయనకు అన్ని కులాల మద్దతు అవసరం లేదా అంటూ నిలదీశారు. ఏదో ఒక కులాన్ని వెనకేసుకు రావడం సరైన పద్ధతి కాదని, అసలు వర్గీకరణ ఏ కులాన్ని తప్పు పట్టడం కాదని అందరికీ వారి జనాభా ప్రకారం సమాన రిజర్వేషన్లు కల్పించడమేనని అన్నారు. పట్టణ,తెనాలి మండల ఎస్.సి.సెల్ అధ్యక్షులు అత్తోట శరత్, కోపల్లె శ్రీనులు మాట్లాడుతూ శాసన సభలో వర్గీకరణ బిల్లుకు ఆమోదం లభించేందుకు సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు మరియు శాసన సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. మండలిలో వైసిపి సభ్యులు అడ్డుపడడం సమంజసం కాదని, ఆర్డినెన్సు ద్వారా ముందుకు వెళ్తున్న ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఐటిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి మల్లవరపు విజయ్, గాజులవర్తి సురేష్, సిహెచ్ రాజేంద్రప్రసాద్, డేవిడ్, అబ్రహం, రావూరి ఆనంద్, కరెవరపు సురేష్, వీరేంద్ర, పినపాటి గోపి తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమాలు...

### భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా పలు చోట్ల నివాళులు....



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** భగత్ సింగ్ స్ఫూర్తితో పీడత వర్గ ప్రజల సంక్షేమం కోసం ఉద్యమాలు నిర్వహిస్తామని సిఐటియు సీనియర్ నాయకులు గుంటూరు విజయ్ కుమార్ అన్నారు. కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో ఆదివారం సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన భగత్ సింగ్ 94 వర్ధంతి సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయ నాయక్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. విజయ్ కుమార్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం పోరాటంలో భగత్ సింగ్, రాజ్ గురు సుఖ్ దేవ్ పాత్ర చాలా కీలకమన్నారు. దేశంలో మతోన్మాద రాజకీయాలు బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత లౌకికవాదానికి తూట్లు పొడిచిందని విమర్శించారు.దేశంలో రాష్ట్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలకు భగత్ సింగ్ స్ఫూర్తితో నిరంతరం పోరాటం సాగిస్తామన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు డి శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

## 30న వెలగపూడి రానున్న సీఎం చంద్రబాబు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** తుళ్లూరు మండలం వెలగపూడి గ్రామంలో రాష్ట్ర సచివాలయం సమీపంలో 30వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా ప్రజలు, దాతలు, ప్రభుత్వం ,భాగస్వామ్యం (పీ4) కార్యక్రమం ప్రారంభోత్సవంలో పాల్గొనున్న నేపథ్యంలో అక్కడి ఏర్పాట్లను ఆదివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, గుంటూరు ఆర్డీవో శ్రీనివాసరావు తో కలిసి పరిశీలించారు. సభా ప్రాంగణం వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి అధికారులకు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి సూచనలు చేశారు. అంతకుముందు రాష్ట్ర సచివాలయంలో మార్చి,25 మరియు 26 వ తేదీలలో రెండు రోజులపాటు జరిగే జిల్లా కలెక్టర్ల సమావేశానికి సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. నిర్దేశించిన మేరకు అధికారులు ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో సచివాలయ ప్రోటోకాల్ డైరెక్టర్ మోహన్ రావు, జడ్పీ సీఈవో జ్యోతి బసు, డి ఆర్ డి ఏ పి డి విజయలక్ష్మి, పౌరసరఫరాల అధికారి కోమలి పద్మ, జిల్లా ఉపాధి కల్పనాధికారి దుర్గాబాయి, గుంటూరు పశ్చిమ మండల తాసిల్దార్ వెంకటేశ్వర్లు, తుళ్లూరు మండల తహసిల్దార్ సుజాత తదితర అధికారులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ భగత్ సింగ్ జీవితం నేటి యువతకు ఆదర్శం




గుంటూరు మేజర్ న్యూస్ : దేశభక్తి ప్రజాతంత్ర ఉద్యమం ఆధ్వర్యంలో బహుజన ప్రజా సంఘాలు స్థానిక గుంటూరు కొత్తపేట నందుగల కామ్రేడ్ భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించడమైనది. ఈ కార్యక్రమానికి దేశభక్తి ప్రజాతంత్ర ఉద్యమం జిల్లా కన్వీనర్ డి సుధాకర్ అధ్యక్షత వహించారు. వక్తలు మాట్లాడుతూ కామ్రేడ్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ లు అతి చిన్న వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం సమసమాజ నిర్మాణం కోసం పోరాడి అమరులైనారని, వారి ఆశయాలను కొనసాగించాలని అన్నారు. కామ్రేడ్ భగత్ సింగ్ కలలు కన్న గొప్ప గొప్ప ఆశయాలను నేటి యువత భగత్ సింగ్ జీవిత ఆశయాలను అందిపుచ్చుకొని కొనసాగాలని పేర్కొన్నారు. గొప్ప గొప్ప మహనీయులు అమరవీరులు జీవిత చరిత్ర లను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని అన్నారు. అరణ్యాలలో ఆదివాసుల నివసించే ప్రాంతాలలో ఖనిజ సంపదను కార్పొరేట్లకు దోచి పెట్టేందుకు ఆదివాసులపై మారణకాండను కొనసాగించటం సరైంది కాదని అన్నారు. కామ్రేడ్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ లాంటి అమరవీరుల ఆశయాలను కొనసాగించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన వారిలో సామాజిక న్యాయ కేంద్రం కన్వీనర్ వై కోటేశ్వరరావు ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక గుంటూరు జిల్లా కన్వీనర్ కోలా నవజ్యోతి జాతీయ బీసీ బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు బహుజన మహాసభ కేంద్ర కార్యదర్శి జి ఆర్ భగత్ సింగ్, దేశభక్తి ప్రజాతంత్ర ఉద్యమం రాష్ట్ర ఉపాధ్యక్షులు తమలపాకుల సుబ్బారావు న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వేల్పూరి నరసింహారావు దళిత ఉద్యమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు గంటా ప్రభుదాస్ రజక జనసేవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు భీమ్ సేన సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపు నీలాంబరం ప్రేమయ్య ఏసుపాదం తదితరులు ఉన్నారు.

## చేయి చేయి కలిపి ఐక్యత చాటుతున్న నేతలు

### కుల నిర్మూలన సోషలిజం లక్ష్యాలుగా పోరాడుదాం



**గుంటూరు,రూరల్ మేజర్ న్యూస్ :** కుల నిర్మూలన సోషలిజం లక్ష్యాలుగా పోరాటాలు కొనసాగిస్తామని భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు పిటిఎం శివప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం గుంటూరు నగరంలో భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నిక,ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. భూమి, విద్య, వైద్యం ప్రభుత్వ ఆధీనంలో ఉంటేనే అనగారిన వర్గాలకు భరోసా ఉంటుందన్నారు.కేంద్ర బడ్జెట్లో రాష్ట్ర అభివృద్ధికి, కుల నిర్మూలనకు తగిన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు.కేంద్ర సమన్వ యకర్త దుర్గం సుబ్బారావు పూలే – అంబేద్కర్ – పెరియార్ ఆలోచన విధానం పై ప్రసంగించారు. విశిష్ట అతిధులుగా పాల్గొన్న డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బీపీ మండల్ సేన్ ద్వారా పూలే – అంబేద్కర్ –పెరియార్ విధానాలను ప్రచారం చేస్తున్నామన్నారు.ముస్లిం ఆలోచన వేదిక ఏ ఎం ఖాన్ అంజానీ మాట్లాడుతూ బహుజన ఐక్యత కోసం భారతీయ అంబేద్కర్ చేసిన కృషి అభినందనీయమన్నారు. సామాజిక న్యాయ పోరాట సమితి వ్యవస్థకులు పేరూరి మురళి కుమార్, ప్రజాకాంక్ష ఎడిటర్ పూలతోట కృష్ణారావు, యువ పారిశ్రామికవేత్త మొండెం శ్రీనివాస్, విసికె పార్టీ మహిళా అధ్యక్షురాలు కైలా జయసుధ తదితరులు ప్రసంగించారు. అనంతరం 46 మందితో నూతన రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేశారు.ఏపీ రాష్ట్ర అధ్యక్షునిగా ఉలగనాథన్ గణపతి ఎన్నికయ్యారు. నూతన రాష్ట్ర కమిటీ భారత రాజ్యాంగ పీఠికపై ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం నూతన రాష్ట్ర కమిటీ సభ్యులకు వ్యవస్థాపక అధ్యక్షుడు పిటియం శివప్రసాద్ నియామక పత్రాలను అందజేశారు. పాలకుంట శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పల్లం తాతయ్య వందన సమర్పణ చేశారు.

## కోవిడ్ ఫైటర్ సేవలు అభినందనీయం : కమిషనర్



**గుంటూరు మేజర్ న్యూస్ :** ఐదేళ్ల క్రితం గుంటూరు నగరంలో కోవిడ్ పారిన పడి మరణించిన వేలాదిమందికి ఉచితంగా దహన సంస్కారాలు చేయడం, లక్షలాదిమంది పేదలకు భోజన సదుపాయం కల్పించడం, ఆధునిక అంబులెన్స్ తో వందలాది మందికి పలు విధాల ఆరోగ్య సేవలు అందించడం హర్షణీయం, అభినందనీయమని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు కొనియాడారు. ఈనెల 23వ తేదీ గుంటూరులోని స్థానిక కోబాల్ట్ పేట మూడో లైన్ లో 30 మంది పేద మహిళలకు గత నాలుగు నెలలుగా శిక్షణ అందించి ఉచితంగా నూతన కుట్టుమిషన్లను బహుకరించి వారిలో ఆత్మవిశ్వాసం, ఆత్మస్థైర్యాన్ని నింపి, సాధికారతవైపు పురోగమించేటట్టు కోవిడ్ ఫైటర్స్ కృషి చేయడాన్ని స్వాగతించారు. గుంటూరు నగరంలోని దాతృత్వం గల సంస్థలన్నిటితో ఒక విశాల వేదికను ఏర్పాటు చేసి గుంటూరు నగరపాలక సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు విస్తృత పరుస్తామన్నారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ ప్రపంచ ఆనంద సూచికలో అతి చిన్న దేశమైన ఫిన్లాండ్ మొదటి స్థానంలో ఉండగా అత్యధిక జనాభా గల భారతదేశం 118వ స్థానంలో ఉండడం బాధాకరమన్నారు. భారతదేశంలో సేవా సంస్థలు మరిన్ని ముందుకు వచ్చి సమాజంలోని అసమానతలను తగ్గించడానికి, సేవా కార్యక్రమాలను పెంపొందించడానికి కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీని ప్రోత్సహించాలన్నారు. కోవిడ్ ఫైటర్స్ వ్యవస్థాపకులు పఠాన్ అల్లాబక్షు ప్రసంగిస్తూ దాతలు మరింత మంది ముందుకు వచ్చి కోవిడ్ ఫైటర్స్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు తోడ్పాటును అందించాలని కోరారు. కార్మెల్ సేవా సదన్ వ్యవస్థాపకులు జాక్ క్లమాకస్ (గోతాల స్వామి) ప్రసంగిస్తూ అభాగ్యులైన నిరుపేదలకు కార్మెల్ సేవా సదన్ నిరంతరం ఆశ్రయమిస్తుందని, పొన్నూరులో 300కు పైగా మహిళా మానసిక వికలాంగులు, గుంటూరులో 70 మంది పురుష మానసిక వికలాంగులను చేరదీసి సేవలందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇబ్రహీం, డాక్టర్ ఆదం ఖాన్, రుద్ర చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సుభాని, నేస్తం వ్యవస్థాపకులు జలీల్ అహ్మద్, జవహర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ అస్ర హుస్సేన్, టోపీ బాబు, సైజుద్దీన్, ఆవాజ్ నేత చిస్టీ, బాజీ భాయ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పులి శ్రీనివాసులు కుట్టుమిషన్ శిక్షణ పొందిన 30 మంది మహిళలకు నూతన కుట్టు మిషన్లు అందజేస్తూ ప్రతిభ పురస్కార పత్రాలను అందజేశారు.

# నేటి యువతకు భగత్ సింగ్ స్ఫూర్తిదాయకం

**సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి రాంబాబు**



**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్ :** బ్రిటిష్ సామ్రాజ్యవాదులు నా దేశం విడిచి వెళ్లాలని, మమ్మల్ని ఉరితీస్తే..మాలాంటి భగత్ సింగ్ లు లక్షలాదిమంది పుడతారని అంటూ చిన్న వయసులోనే ఉరికొయ్యని ముద్దాడిన విప్లవ వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లని సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు అన్నారు. ఆదివారం భగత్ సింగ్ 94వ వర్ధంతి సభను సీపీఐ ఆఫీసులో నిర్వహించారు. ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కోసం పోరాడిన ధీరులు భగత్ సింగ్ అని పేర్కొన్నారు. కన్నెగంటి హనుమంతు, అల్లూరి సీతారామరాజు, చంద్రశేఖర్ ఆజాద్ వంటి ఎంతోమంది మహానుభావులు స్వతంత్ర భారతం కోసం తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యజించిన వీరులని సేవలను స్మరించుకున్నారు. దేశ స్వతంత్ర ఫలాలను పేదలకు అందించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని, కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను ధారాధత్వం చేస్తుందని విమర్శించారు. భగత్ సింగ్ సాక్షిగా రానున్న కాలంలో మరిన్ని ప్రజా పోరాటానికి శ్రీకారం చుడతామని, రైతులు కార్మికులు పేదలందరూ ఒక తాటి మీదకు వచ్చి పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా బాలోత్సవ ప్రధాన కార్యదర్శి కట్టా కోటేశ్వరావు, సిపిఐ ఏరియా కార్యదర్శి సత్యనారాయణ రాజు, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్.కె చిన్న జాన్ సైదా, కాసా వీరయ్య, ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు కాసా గోపి కృష్ణ, ఏఐటియుసి నాయకులు ప్రసన్న, శివసాయి, గిరి, కోయి శీను, నాగేశ్వరావు, గోవిందరెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్‌లోపే కొత్త కౌలు చట్టాన్ని తీసుకురావాలి

**మంత్రి నాదెండ్లకు ఏపీ కౌలు రైతుల సంఘం విజ్ఞప్తి**



**తెనాలి, మేజర్ న్యూస్ :** రానున్న ఖరీఫ్ సీజన్ లోపే కొత్త కౌలు చట్టం తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ప్రతినిధి బృందం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కౌలు చట్టంపై నియమించిన మంత్రివర్గ ఉప సంఘం సభ్యులు నాదెండ్ల మనోహర్ ను కోరింది . ఇప్పటికే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత ఖరీఫ్ , రభీ సీజన్లో కొత్త చట్టం రాకపోవడం వల్ల కౌలు రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్నారు కొత్త చట్టం రాకపోవటం వల్ల ఈ క్రాప్ చేయటంలోను , పంట రుణాలు , మిగిలిన ప్రభుత్వ పథకాలు పొందటంలోనూ కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారు వ్యవసాయ రంగంలో ఎన్నో మార్పులు తీసుకొస్తాననే ప్రభుత్వం వాస్తవ సాగుదారులుగా ఉండి వ్యవసాయాన్ని నష్టాల్లో కూడా సాగు చేసి దేశంలో ప్రజలందరికీ ఆహార ధాన్యాలు అందించే కౌలు రైతుల ఎడల సానుకూలంగా నిర్ణయాలు తీసుకోవాలని కోరాము. ఎన్నికల ముందు తెలుగుదేశం కూటమి పాత కౌలు చట్టాన్ని రద్దు చేస్తామని కౌలు రైతులకు మేలు జరిగేటట్లు రక్షణ కల్పించేటట్లు కొత్త కౌలు చట్టం తీసుకొస్తామని ప్రకటించారు ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కౌలు ముసాయిదా చట్టాన్ని తయారు చేసింది . కొన్ని జిల్లాలో ప్రాంతీయ సమావేశాలు జరిపి రైతులు , కౌలు రైతులు , సంఘాల అభిప్రాయాలను కూడా తీసుకున్నారు. ఈ ఫిబ్రవరి,మార్చి నెలలో జరిగిన రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టారు . ఆ సందర్భంగా పాత కౌలు చట్టాన్ని రద్దు చేస్తున్నామని కొత్త కౌలు చట్టాన్ని తీసుకొస్తున్నామని చెప్పారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే కొన్ని ప్రాంతీయ సమావేశాలు జరిపి కౌలు రైతు సంఘాలు రైతులు కౌలు రైతుల అభిప్రాయాలు కూడా తీసుకున్నామని కాబట్టి త్వరలోనే ఈ చట్టాన్ని తీసుకొస్తామని సభలో చెప్పారు వ్యవసాయ బడ్జెట్ పుస్తకంలో కూడా ఈ విషయాలన్నీ రాశారు . కేంద్ర ప్రభుత్వం ఇవ్వకపోయినా అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి కౌలు రైతుకు 20వేల రూపాయలు ఇస్తామని ప్రకటించారు .కానీ సమావేశాలు పూర్తయ్యాయి. రెండు వ్యవసాయ సీజన్ లు అయిపోయాయి త్వరలో మళ్లీ ఖరీఫ్ ప్రారంభం కాబోతుంది కౌలు అగ్రిమెంట్లు మే నెల నుండి ఎక్కువమంది చేసుకుంటారు ఈ లోగా శాసనసభ సమావేశాలు జరగవు కొత్త చట్టం తీసుకురావడం సాధ్యం కాదు కావున రాష్ట్ర ప్రభుత్వాము కనీసం ఆర్డినెన్స్ రూపంలో అయినా నూతన కౌలు చట్టాన్ని తీసుకురావాలని కోరారు. ఇందుకు మంత్రి మనోహర్ స్పందిస్తూ ఇంకో రెండు ఉప సంఘ సమావేశాలు జరిపి మంత్రివర్గంలో కూడా చర్చించి చట్టం తీసుకొస్తామని కౌలు రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు . ప్రతినిధి బృందం మంత్రి తో రానున్న ఖరీఫ్ సీజన్ లోపు చట్టం తీసుకురావాలని లేకపోతే కౌలు రైతులకు చాలా నష్టం జరుగుతుంది అని నొక్కి చెప్పారు మీ ప్రతిపాదనలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు ఈ ప్రతినిధి బృందంలో ఏపీ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబు , సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు ఎం .నాగమల్లేశ్వరరావు ,జిల్లా నాయకులు ములక శివసాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసంను పురస్కరించుకుని మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం మస్జీద్ –ఎ– మొహమ్మద్ ఆవరణలో ఆదివారం పేద ముస్లింలకు రంజాన్ తోఫా కిట్ లను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన నాయుడు శ్రీనివాసరావు & సన్స్ ఆర్థిక సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి టీడీపీ నాయకులు ఆకుల ఉమా మహేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్ లను పంపిణీ చేశారు. ఒక్కో పేద ముస్లిం కుటుంబానికి 10 కిలోల బియ్యం, కేజీ గోధుమ పిండి, లీటరు నూనె, అర కేజీ కందిపప్పు, అరకేజీ పంచదార, అర కేజీ, సేమియా, అర కేజీ సగ్గు బియ్యం, కేజీ ఉల్లి పాయలు, 200 గ్రాముల డాల్డా, కారం, ఉప్పు, పసుపు ప్యాకెట్ ల చొప్పున 25 పేద ముస్లిం కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నీలం అంకారావు, కర్నాటి శివ సత్య నారాయణ, ఫిరోజ్ ఖాన్, గడదాసు రంగారావు, దానబోయిన శివ శంకరరావు, యలమంచిలి పద్మజ, జనసేన పార్టీ నాయకులు లేళ్ల సాయి నందన్, బత్తినేని అంజయ్య, కోలా సౌభాగ్యారావు, ఆకుల అజయ్ బాబు, ఆకుల మస్తాన్ రావు, చైతన్య, పూర్ణ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఎంఎంఏ అధ్యక్షునిగా రమేష్

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్**




ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఆర్‌వివి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గుంటూరు జిల్లా పరిషత్ సమావేశ భవనంలో ఆదివారం జరిగిన సమావేశానికి అసోసియేషన్ అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో పదవి కాలం ముగిసిన 13 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు ఎంపిక ఏప్రిల్ 30 తేదీన జరుగుతుందని సమావేశం నిర్ణయించింది. ఈ సందర్భంగా బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎంతోకాలంగా పంచాయతీరాజ్ శాఖలో పనిచేసిన ఉద్యోగుల పదోన్నతులు కల్పించాలని కోరారు 50% కోటాకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లకు ఎండివోలుగా పదోన్నతులు కల్పించాలని కోరారు. రికార్డు ల్యాబ్ లైబ్రరీ అసిస్టెంట్లకు జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో రాష్ట్ర కమిటీ ట్రెజరర్ పి.దస్తగిరి ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కూచిపూడి మోహన్ రావు కొండూరు శ్రీనివాసరావు జిల్లాల పూర్వపు ఉపాధ్యక్షులు మురారి సత్తిబాబు శ్రీధర్ బాబు జి ఎన్ ప్రసాద్ పూర్ణచంద్రారెడ్డి కే సాగర్ రెడ్డి పెంచలయ్య చెంచు రత్నం మురళీకృష్ణ రెడ్డి బాబా వివిధ జిల్లాల కార్యదర్శి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలు



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పిడుగురాళ్ల మండలం, కొత్త వెల్లంపల్లి గ్రామంలోని ముదిరాజ్ సామజికవర్గానికి చెందిన వైసీపీ కార్యకర్తలు వైసీపీ పార్టీ విధానాల పట్ల విసుగు చెంది, గురజాల నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ఊరూరా చేస్తున్న అభివృద్ధి నచ్చి, ఈరోజు గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీ లోకి చేరటం జరిగింది. పార్టీలోకి చేరిన గొర్రె శ్రీనివాసరావు, గొర్రె అనిల్ కుమార్ వార్డు మెంబర్, గొర్రె నాగరాజు, గొర్రె దుర్గారావు, గంజనబోయిన చిన్న సింగరయ్య తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరటం జరిగింది.

## 250 మందికి ఉచిత కంటి పరీక్షలు



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పట్టణంలోని శ్రీ వాసవి కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 250 మందికి పరీక్షలు నిర్వహించినట్లు కళ్యాణ మండపం అధ్యక్షులు కుటుంబరావు తెలిపారు. నరసరావుపేట రామలింగారెడ్డి హాస్పిటల్స్ వైద్యబృందంచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా పిడుగురాళ్ల పట్టణ మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు హాజరయి కంటి పరీక్షలు చేయించుకొవడం జరిగింది.

# తిరుమలను తలపించేలా అమరావతిలో శ్రీవారి ఆలయం

- ఆలయం చుట్టూ భారీ ప్రాకారం, ప్రధాన ముఖద్వారం, ఏడంతస్తుల్లో మహారాజ గోపుర నిర్మాణం
- రూ. 185 కోట్లు ఖర్చు చేయనున్న ప్రభుత్వం
- శ్రీవారి ఆలయాన్ని ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దనున్న ప్రభుత్వం



**గుంటూరు జిల్లా నేటిదినపత్రిక సూర్య బ్యూరో :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో తిరుమలను తలపించేలా శ్రీవారి ఆలయాన్ని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆలయం చుట్టూ భారీ ప్రాకారం, ప్రధాన ముఖద్వారం వద్ద ఏడు అంతస్తులతో మహారాజ గోపురం, మూడు దిక్కుల్లో ఐదు అంతస్తులతో గోపురాలు, మాడ వీధులు, పుష్కరిణితోపాటు స్వామివారికి నిత్య కైంకర్యాలు, ఉత్సవాలతో అమరావతిలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దనున్నారు. రాజధాని నిర్మాణ పనులతోపాటు సమాంతరంగా ఆలయ నిర్మాణాన్ని కూడా చేపట్టనున్నారు. ఇందుకోసం రూ. 185 కోట్లు ఖర్చు చేయనున్నారు. అమరావతిలో శ్రీవారి ఆలయాన్ని నిర్మించాలని ఏడేళ్ల క్రితమే అప్పటి టీడీపీ ప్రభుత్వం నిర్ణయించింది. వెంకటపాలెం వద్ద ప్రధాన అనుసంధాన రహదారికి, కృష్ణా కరకట్టకు మధ్యలో 25 ఎకరాల భూమిని కూడా కేటాయించింది. రూ. 150 కోట్లతో నిర్మించాలని నిర్ణయించారు. ఈ ప్రతిపాదనకు 2018లో టీటీడీ ధర్మకర్తల మండలి ఆమోదం కూడా తెలిపింది. పనులు ప్రారంభించిన కొన్నాళ్లకే వైసీపీ అధికారంలోకి రావడంతో ఈ పనులు ఎక్కడివక్కడ నిలిచిపోయాయి. రూ. 150 కోట్లు ఖర్చు చేస్తామన్న టీటీడీ అంచనా వ్యయాన్ని రూ. 36 కోట్లకు పరిమితం చేయడంతో ప్రధాన ఆలయం, లోపలి ప్రాకారం, ఒక రాజగోపురం, ధ్వజస్తంభ మండపాల నిర్మాణంతో సరిపెట్టింది. ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆలయ నిర్మాణానికి ముందడుగు పడింది.

# టెక్నాలజీ పై విద్యార్థులు దృష్టి పెట్టాలి

- మన్నవ మోహనకృష్ణ పిలుపు
- మలినేని లక్ష్మయ్య ఇంజనీరింగ్ కాలేజీలో హా కథాన్ కార్యక్రమం



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరులో మలినేని లక్ష్మయ్య ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన "సైబర్ సెక్యూరిటీ" "ఆర్థిక నిర్ణయాల కోసం డేటా విశ్లేషణ" మీద ఆదివారం జరిగిన హాకథాన్ కార్యక్రమానికి ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. ఆర్బిఎల్, సిడాక్, ఐఎన్‌టియుకె, ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ సైబర్ సెక్యూరిటీలో ఆర్ టి జి ఎస్ పై ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల గురించి విద్యార్థులతో మన్నవ మోహన కృష్ణ చర్చించారు. భవిష్యత్తు లో రానున్న నూతన ఆవిష్కరణలు గురించి వివరించారు. టెక్నాలజీ అంటే మక్కువ చూపించే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా ఐటీ మంత్రి నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ లో టెక్నాలజీ రంగం అభివృద్ధి చేయటంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. ఆర్ట్ ఫీషల్ ఇంటిల్జెన్స్ సాంకేతిక విప్లవంలో ఆంధ్రప్రదేశ్ ని నూతన ఆవిష్కరణల కేంద్రంగా రూపుదిద్దే దిశగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి నారా లోకేష్ చర్యలు చేపడుతున్నారు అని మోహన కృష్ణ అన్నారు. ఫైనాన్స్ టెక్నాలజీ ఆర్ట్ ఫీషల్ ఇంటిల్జెన్స్ లో మంచి భవిష్యత్ ఉంది, గొప్ప కలలు కని, వాటిని సాకారం చేసుకోవటంలో విద్యార్థులంతా కష్టపడాలి అన్నారు. ఈ హాకథాన్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మన్నవ మోహనకృష్ణ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మలినేని లక్ష్మయ్య ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ మలినేని పెరుమాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే ఆంధ్రప్రదేశను నెంబర్ వన్‌గా నిలపాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం : మంత్రి నాదెండ్ల



**తెనాలి, (కొల్లిపర) మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గంలోని కొల్లిపరలో కృష్ణా కరకట్ట మీదుగా కృష్ణా-వెస్ట్ కాలువ పై రూ. 4.19 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న హై లెవెల్ వంతెన పనులకు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శంకుస్థాపన చేశారు. ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ అలపాటి రాజేంద్రప్రసాద్, కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఈ వంతెన నిర్మాణం వల్ల సుమారు 20 వేల మంది ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. సురక్షితంగా, సౌకర్యవంతంగా ప్రయాణించే వెసులుబాటు కలుగుతుందన్నారు. పట్టణాలు, పల్లెలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో నిధులు సమకూర్చి, ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామని చెప్పారు. 2025-26 సంవత్సరానికి తెనాలి నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ. 97.60 కోట్ల నిధులు మంజూరైనట్లు వెల్లడించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దాలని కృతనిశ్చ యంతో పనిచేస్తున్నామని తెలిపారు. కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ, తెనాలి నియోజకవర్గ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యంగా మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం మ్యాచింగ్ ఫండ్ ఇవ్వలేక వదిలేసిన ఈ వంతెన ప్రాజెక్టును, కూటమి ప్రభుత్వం కేంద్ర సహకారంతో మంజూరు చేయించుకోవడమే కాకుండా నిధులు కేటాయించగలిగిందన్నారు. తెనాలి నియోజక వర్గంలో నిధులు తక్కువగా మంజూ రయ్యాయని అయితే మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేక కృషితో మరో రూ. 10 కోట్ల అదనపు నిధులను సాధించారని చెప్పారు. కేవలం 9 నెలల వ్యవధిలోనే నియోజకవర్గానికి రూ. 36 కోట్ల నిధులను తీసుకురావడంలో మంత్రి విజయం సాధించారని ప్రశంసించారు.

అంతేగాక త్వరలోనే రైతులకు ఉపయోగపడే డొంక రోడ్లకు నిధులు కేటాయించి, నిర్మాణ పనులను వేగవంతం చేయనున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ అలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సమాన స్థాయిలో ముందుకు తీసుకువెళ్లేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకుడికి డాక్టరేట్

**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఈసీఈ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ శేఖర్ మానేపల్లి అనే అధ్యాపకుడికి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందించిందని వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ "డిజైన్ ఆఫ్ వైడ్ బ్యాండ్, అల్ట్రా%-%వైడ్ బ్యాండ్, సూపర్ వైడ్ బ్యాండ్ యాంటినాస్ ఫర్ మైక్రోవేవ్ ఇమేజింగ్" అనే అంశంపై ఆయన పరిశోధన చేశారని తెలియజేశారు. ఈయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఈసీఈ డిపార్ట్‌మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నేలటూరి సుమన్ గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. ఈయన తన పరిశోధనలో భాగంగా 1 ఎస్‌సీఐ, 2 స్కోపస్ పేపర్లు, 1 ఇండియన్ పేటెంట్ పబ్లిష్ చేశారని వెల్లడించారు. పీహెచ్‌డీ పట్టా పొందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ శేఖర్ మానేపల్లిను వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.



# గురజాల నియోజకవర్గ ఆపద్బాంధవుడు యరపతినేని శ్రీనివాసరావు

## జనసేన జాయింట్ సెక్రటరీ ఖాసీం సైదా

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పట్టణంలో మూడు నెలల క్రితం గుండెపోటుతో మరణించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త షేక్ సుభాని కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి నిస్సహాయ స్థితిలో ఉండగా ఆ కుటుంబానికి పెద్దదిక్కుగా నిలబడి సహృదయంతో మూడు లక్షల రూపాయలు ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకున్న గురజాల శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావుని, గురజాల నియోజకవర్గంలో కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా ఉంటూ, ఆయా కుటుంబాలకి పెద్ద దిక్కుగా ఉంటున్న గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావుకి జనసేన జిల్లా జాయింట్ సెక్రెటరీ కాసిం సైదా ధన్యవాదాలు తెలియజేశారు.



# స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం- మంత్రి నాదెండ్ల

**తెనాలి, (కొల్లిపర) మేజర్ న్యూస్ :** మండల కేంద్రం కొల్లిపర లోని పాలకేంద్రం వద్ద ఫినిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని స్వచ్ఛంద సంస్థలు ఉచిత వైద్య సేవలు అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. రాజకీయాలకు తావు లేకుండా అందరం కలిసికట్టుగా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుదాం అని పిలుపునిచ్చారు. తెనాలిలో ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందించేందుకు రూ. 30కోట్ల వ్యయంతో క్రిటికల్ కేర్ ఆసుపత్రి నిర్మాణాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ప్రజల రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు రూ. 5 కోట్ల వంతెన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ వేసవి కాలంలో నియోజకవర్గంలోని డొంక రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. నియోజకవర్గంలో డొంక రోడ్ల నిర్మాణానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రూ. 10 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. రైతులకు మేలు చేసేందుకు కూటమి ప్రభుత్వం పాటుపడుతుందని, ప్రజలకు ఏ అవసరం వచ్చినా అధికార యంత్రాంగం ఎప్పుడూ అందుబాటులో ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.



# గుండె జబ్బులు పట్ల నిర్లక్ష్యం తగదు - డాక్టర్ ఆళ్ళ గోపాలకృష్ణ గోఖలే



**గుంటూరు మేజర్ న్యూస్ :** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీ హాస్పిటల్ సౌజన్యంతో గుంటూరులోని జెకెసి కళాశాల ఆవరణలో దాదాపు 700 మంది గుండె జబ్బుల రోగులకు ప్రముఖ కార్డియోతొరాసిక్, వాస్క్యులర్ సర్జన్ మరియు హార్ట్, లంగ్ ట్రాన్స్ ప్లాంట్ సర్జన్ పద్మశ్రీ డాక్టర్ ఆళ్ళ గోపాలకృష్ణ గోఖలే నేతృత్వంలో వైద్య శిబిరం ఘనంగా జరిగింది. వివిధ జిల్లాల నుండి దీర్ఘకాలంగా గుండె సంబంధిత జబ్బులతో బాధపడుతూ హాజరైన వందలాది మందికి బిపి, షుగరు, ఈసీజీ మరియు ఎకో పరీక్షలు నిర్వహించి, వైద్యుల సూచనల మేరకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ ఆళ్ళ గోపాలకృష్ణ గోఖలే ప్రసంగిస్తూ గుండె వ్యాధుల పట్ల నిర్లక్ష్యం తగదని, నిష్ణాతులైన డాక్టర్ల సూచనలు తప్పక పాటించాలని కోరారు. గతంలో గుండెకు శస్త్ర చికిత్స చేయించుకున్న వాళ్లు కనీసం ఏడాదికి ఒకసారి గుండె వైద్యులను సంప్రదించి పరీక్ష చేయించుకోవాలని కోరారు. మారుతున్న జీవన శైలిలో సమతుల్య ఆహారంతో పాటు చక్కటి వ్యాయామం అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. శ్రీ హాస్పిటల్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ బి.వి. నారాయణరెడ్డితో పాటు డాక్టర్ వై. రామ కిషోర్, డాక్టర్ ఆనం నందకిషోర్ తదితర వైద్య సిబ్బంది ఈ శిబిరంలో పాల్గొని రోగులను పరీక్షించి సలహాలు, సూచనలు అందజేశారు. కార్యక్రమానికి ముందు జెకెసి కళాశాల సెక్రెటరీ జాగర్లమూడి మురళీ మోహన్, జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మానవత చైర్మన్ పావులూరి రమేష్, అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీనివాసరావు, మెడికల్ క్యాంప్స్ చైర్మన్ టి. ధనుంజయ రెడ్డి, కార్యదర్శి కె. సతీష్, కోశాధికారి టీ.వీ సాయిరాం, జెకెసి కళాశాల ప్రిన్సిపల్ గోపీచంద్, కార్యక్రమాల విభాగ చైర్ పర్సన్ పి. నాగ సుశీల, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొని సేవలు అందించారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొని సేవలందించిన వైద్య సిబ్బందిని, జెకెసి కళాశాల విద్యార్థినీ విద్యార్థులను నిర్వాహకులు ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు.

# ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వం

## కేంద్రమంత్రి పెమ్మసాని, ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల, నసీర్ వెల్లడి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో కూటమి ప్రభుత్వం సఫలీ కృతమవుతోందని కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి పెమ్మసాని, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాల నరేంద్ర కుమార్, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్ అన్నారు. ఆదివారం పున్నూరులో జరిగిన అంజుమన్ ఏ ఇస్లామియా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ అంజుమన్ కమిటీ నాలుగు దశాబ్దాల చరిత్ర కలిగినటువంటి అంజుమన్ కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైనటువంటి మక్బూల్ కి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలతెలిపారు. ప్రజా సమస్యలు తీరాలంటే కేవలం ఒక బటన్ నొక్కితే తీరవు. బటన్ నొక్కితే రోడ్లు పడతాయా! నీళ్లు వస్తాయా, రైలు ఆగుతాయా..! బటన్ నొక్కితే ఆటోనగర్ బాగుపడుతుందా? షాది ఖానాల నిర్మితమవుతాయా! అని మంత్రి ప్రశ్నించారు. ఇచ్చిన హామీలపై ఒక ప్రణాళిక ఉండాలి. అధికారులను కలవాలి, నిధుల సేకరణ పై స్పష్టమైన అవగాహన ఉండాలి. అన్నిటికీ మించి సమర్థవంతమైన నాయకత్వం ఉండాలి. ఒక్కసారి గుంటూరు పార్లమెంట్లో పరిశీలిస్తే 30-40 ఏళ్లుగా పూర్తికాని ఎన్నో సమస్యలు ఉన్నాయి. మంజూరు అయ్యి పూర్తికాని దశలో ఉన్న వంతెనలు, మంజూరు కానీ రహదారులు, ఆగిపోయిన షాదీఖానాలు ఇలా కొన్ని వందల సమస్యలు కళ్లెదురుగా ఉన్నాయి. గుంటూరులో కొన్ని వందలాది సమస్యలు ఉన్నాయి. పొన్నూరుపై ఇంకా పూర్తిగా దృష్టి పెట్టాల్సి ఉంటుంది. పి ఎం జి ఎస్ వై ద్వారా నిధులు సేకరించడం, అలాగే పొన్నూరు ప్రజల ద్వారా తెలుసుకున్న రైళ్ల నిలుపుదల తదితర సమస్యలన్నింటినీ కూడా పరిశీలిస్తాం. ఇక్కడున్న సమస్యలను పరిష్కరించేలా నేను బాధ్యత తీసుకుంటాను. ఒకవేళ చేయలేకపోతే ఎందుకు చేయలేకపోయామని స్పష్టంగా వివరిస్తాము. ఆటోనగర్ కి కావలసిన స్థల సేకరణ జరగాలి. అది ఎంత ముఖ్యమైనదో నేను ఇప్పుడే మీ అందరి ద్వారా తెలుసుకున్నాను. ముస్లిం సమాజంలో ఉన్న పేదరికంపై నాకు కూడా ఒక అవగాహన ఉంది. అందుకు ఉపయోగపడేలా ఒక స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటాం. సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా ఎడ్యుకేషన్ అందించే చర్యలు తీసుకుంటాం.

నేను ఇలా మీ అందరి ముందు నిలబడి మాట్లాడుతున్నానంటే అందుకు కారణం చదువు. అలాంటి చదువును నిరుపేదలకు అందించడం అంటే ఎంతో అదృష్టం ఉండాలి. ప్రజా సమస్యలను పరిష్కరించడానికి చంద్రబాబునాయుడు గారు ఎంత కష్టపడతారో ప్రతి ఒక్కరికి తెలిసిందే. ఉదయం బయటకు వస్తే అర్ధరాత్రి 12:00 - 1:00 గంటల దాకా పనిచేస్తూనే ఉంటారు. ఇవాళ ఆంధ్రప్రదేశ్ కు ఎన్నో రకాల నిధులు వస్తున్నాయంటే అది కేంద్ర ప్రభుత్వం ఆక్సిజన్ ఇస్తున్నందువల్లే సాధ్యమవుతుంది. భారతదేశంలో ఏ రాష్ట్రానికి ఇవ్వనంతగా ఆంధ్రప్రదేశ్ కు కేంద్రం నిధులు అందజేస్తుంది. నాకు ఈ అవకాశం కల్పించిన ముస్లిం సోదరులందరికీ రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు.

# పేద ముస్లిం మహిళలకు నిత్యావసర వస్తువులు అందజేత..





**వినుకొండ మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని పేద ముస్లిం మహిళలకు రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి , సినీ నిర్మాత లగడపాటి శ్రీనివాస్ నిత్యావసర వస్తువులు అందజేశారు. ప్రతి ముస్లిం కుటుంబాలు సంతోషంగా పండుగ జరుపుకోవాలనే దైవ ప్రవక్త సందేశాన్ని ఆచరిస్తూ ప్రతి సంవత్సరం పేద మహిళలకు రంజాన్ పండుగను పురస్కరించుకొని నిత్యావసర వస్తువులు అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ జానీ, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ ఫారుక్, పట్టణ టి ఎన్ టియుసి అధ్యక్షులు షేక్ అక్బర్ బాషా , లగడపాటి శ్రీనివాస్ యువత, మరియు ముస్లిం మహిళలు పాల్గొన్నారు.

# కాలనీల రూపురేఖలు మారుస్తున్నాం

## వివిధ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నసీర్ శంకుస్థాపన

## పెదకాకాని రోడ్డులో రూ.2 కోట్లతో సీసీ రోడ్లు, 8 కల్వర్టుల నిర్మాణం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో




గుంటూరు తూర్పు నియోజకవర్గంలో సీసీ రోడ్లు, కల్వర్టుల నిర్మాణాలతో కాలనీల రూపరేఖలు మార్చబోతున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. గుంటూరులోని పెదకాకాని రోడ్డులో ఎనిమిది కాలనీలకు సంబంధించిన సీసీ రోడ్లు, కల్వర్టుల నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ సుమారు వందేళ్ల క్రితం నిర్మించిన కచ్చా రోడ్లు మాత్రమే ఇప్పటికీ ఉన్నాయని, దీంతో వివిధ కాలనీల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని సమస్యలను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లామని, ప్రాధాన్య క్రమంలో సమస్యల పరిష్కారానికి అవకాశం కల్పిస్తున్నారని వివరించారు. దీంతో రూ.2 కోట్ల సీసీ డ్రెయిన్లు, ఎనిమిది కల్వర్టులు నిర్మించబోతున్నామని తెలిపారు. వీటి ద్వారా గుంటూరు నగరంలోని ఎన్టీఆర్ నగర్, మంగళదాస్ నగర్, పరమయ్య కుంటతోపాటు చుట్టుపక్కల కాలనీలకు మేలు జరుగుతుందని చెప్పారు. అభివృద్ధి పనులకు సహకరిస్తున్న అధికారులకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ మేయర్ సజీలా, వేల్చూరు కిరణ్, కార్పొరేటర్ రిజ్వాన, చెట్టు కనకారావు, అన్వర్, జబి, వేంకటేశ్వర్లు,రమేష్, విజయ్ బాబు, కోటా పిచ్చిరెడ్డి, మువ్వా శైలజ, రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగకు విరాళం అందించిన శివశక్తి ఫౌండేషన్



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ పట్టణంలోని 12వ వార్డు అంబేద్కర్ కాలనీలో గల మహాలక్ష్మమ్మ అమ్మవారి బోనాల పండుగను ఘనంగా జరుపుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు కోరారు. ఆయన ఆదేశాల మేరకు శివశక్తి ఫౌండేషన్ సభ్యులు ఆదివారం మహాలక్ష్మి గుడి నిర్వాహకులను కలిసి ఫౌండేషన్ తరపున 25 వేలు విరాళాన్ని అందజేశారు. బోనాలు పండుగను ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని వారు కోరారు. కార్యక్రమంలో శివశక్తి ఫౌండేషన్ మేనేజర్ రమేష్ , సౌదా జానీ కౌన్సిలర్ పులి నాగరాజు ,వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు శివాలయం హుండీలు లెక్కింపు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం హుండీలను మంగళవారం లెక్కించనున్నట్లు ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ తెలిపారు.

## హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న బక్కిరెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కాసు



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల మండలంలో అంజనీపురం గ్రామం నందు టీడీపీ మూకల దాడిలో గాయపడి హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న గాదె బక్కిరెడ్డి ని పరామర్శించిన గురజాల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి, వైయస్ఆర్ సీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డా" చింతలపూడి అశోక్ కుమార్, 16వ వార్డు కౌన్సిలర్ కత్తెరపు వాసుదేవ రెడ్డి,తోపాటు తదితర నాయకులు పాల్గొన్నారు..

## గుర్తుతెలియని వ్యక్తి మృతి



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల మండలంలో తుమ్మలచెరువు గ్రామం వద్ద శనివారం జరిగిన ప్రమాదంలో గాయపడిన వ్యక్తి నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం రోజు మృతి చెంది నట్లు పోలీసులు తెలిపారు. మృతుడు ఆకుపచ్చ రంగు పట్టీల చొక్కా, ఫాంట్, 35 సంవత్సరాలు కలిగి, గడ్డం పెరిగి వున్నాడన్నారు. పిడుగురాళ్ల పరిసర ప్రాంతాలకు చెందిన వ్యక్తిగాభావిస్తున్నారు. మృతుని ఆచూకీ సంబంధించిన వివరాలు తెలిసిన యెడల పిడుగురాళ్ల పోలీసువారికి తెలియజేయాలని ఎస్ హెచ్ ఓ వెంకట్రావు తెలిపారు.

## మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ




**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** సత్తెనపల్లి నియోజకవర్గం 100 పడకల ప్రభుత్వ వైద్యశాల ప్రారంభోత్సవం సందర్భంగా సత్తెనపల్లి విచ్చేసిన వైద్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ ను నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్న లక్ష్మీనారాయణ తో కలిసి వైద్యశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు

**నూతన హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ**

నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు సత్తెనపల్లి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సాయి కృష్ణ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు డా"సింగరాజు సాయి కృష్ణ ను ఎమ్మెల్యే డా"అరవింద బాబు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ సమేత గోపయ్య స్వామివారి తిరుణాళ్ల మహోత్సవం



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** వెల్దుర్తి మండలంలోని గుండ్లపాడు నందు వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ సమేత గోపయ్య స్వామి వారి 23వ వార్షికోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో స్వామివారి కల్యాణ మహెూత్సవాన్ని ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. తిరుణళ్ల సందర్భంగా స్థానిక టిడిపి యువ నాయకులు తోట వీరాంజనేయులు స్వామివారికి నూతన పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని స్వామివారి తీర్థ ప్రసాదలను స్వీకరించారు. అనంతరం స్వామివారి దర్శనార్థం విచ్చేసిన భక్త జనులకు గ్రామస్తులు ఐకమత్యంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# భగత్ సింగ్ ఆశయాల సాధన కోసం యువత ఉద్యమించాలి




**వినుకొండ మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలి.మారుతీ వరప్రసాద్ సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి. బూదాల శ్రీనివాసరావు సిపిఐ వినుకొండ నియోజకవర్గ కార్య దర్శి .వినుకొండ పట్టణంలోని శివ స్తోత్ర సెంటర్ దగ్గర బ్రిటిష్ పాలకులు అంతం కావాలని, తెల్ల దొరల పాలనకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేపట్టి 23 ఏళ్ల వయసులోనే ప్రాణ త్యాగం చేసిన సర్దార్ భగత్ సింగ్ భారతదేశ యువతకు స్ఫూర్తిగా నిలవాలని ఆయన ఆశయాల సాధన కోసం యువత ముందుకు రావాలని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ అన్నారు. ఆదివారం నాడు వినుకొండ పట్టణంలోని శివయ్య స్తూపం సెంటర్ లో సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ అఖిలభారత యువజన సమాఖ్య, సిపిఐ వినుకొండ నియోజకవర్గ కమిటీ ల ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ చిన్న వయసులోనే ఆ ముగ్గురు వీరులు దేశం కోసం ప్రాణాలర్పించి అమరులయ్యారని తెల్ల దొరలు విధించిన ఉరిశిక్షను ఆనందంగా స్వీకరించి మార్చి 23 1931 ఉరితాడును సైతం ముద్దాడి ప్రాణాలర్పించిన రోజును మనం వారి త్యాగాల గురించి స్మరించుకుంటూ వారి జ్ఞాపకార్థం ఈ వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించుకుంటున్నామని 23 ఏళ్ల వయసులోనే ప్రాణ త్యాగం చేసిన ఈ ముగ్గురు వీరులు నాటి తరానికి కాదు నేటి యువతకు కూడా ఆదర్శం గా తీసుకోవాలని ఉరి కంభం ఎక్కడానికి ముందు కూడా తమ ముఖంలో చిరునవ్వు చెరగనివ్వని ఈ యోధులు దేశం కోసం చావును కూడా ఎంతో ఆనందంగా స్వీకరించారని ఆయన అన్నారు. సిపిఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి యువతకు భగత్ సింగ్ పోరాట పటిమ ఒక దిక్సూచిగా ఆదర్శంగా ఉండాలని దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన వీరులు దేశ యువతరానికి ఆదర్శం కావాలని కోరుకుంటున్నాము అని నిస్వార్థం, త్యాగనిరతి, దేశభక్తి, నేటి రాజకీయాలలో పూర్తిగా కొరవడినాయని దేశ రాజకీయాలలో కి స్వార్థ చింతనలేని యువకులు రావాలని చైతన్యవంతమైన పోరాటాలతో నిర్దిష్టమైన పోరాటాలతో ప్రజా సమస్యల పరిష్కారాల కొరకు రాజకీయాలలో అడుగుపెడితే కమ్యూనిస్టు పార్టీ వారిని స్వాగతిస్తుంద ని వారిని ఆదరించి పార్టీ ప్రజాసంఘాలలో ప్రజా సేవకు నిమగ్నులయ్యే విధంగా తయారు చేస్తామని ఆయన అన్నారు. మార్చి 23 నుండి ఏప్రిల్ 14 వరకు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాల పై సిపిఐ ప్రచార ఆందోళన యాత్ర ప్రారంభం.మారుతీ వరప్రసాద్ సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి.భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ సమితి దేశవ్యాప్త పిలుపుమేరకు మార్చి 23 భగత్ సింగ్ వర్ధంతి రోజు నుండి ఏప్రిల్ 14 డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వరకు కేంద్ర ప్రభుత్వ విధానాలపై బిజెపి మతోన్మాద పోకడలపై ప్రతిపక్ష రాజకీయ పార్టీలపై కక్ష సాధింపు విధానాలు ప్రతిపక్షాలపై వివిధ రాష్ట్రాలలో సిబిఐ, ఈడి కేసులతో భయకంపితులను చేయుచు దేశ రాజకీయాలని తమ కనుసైగలలో నడవాలని భయకం పితులను చేస్తూ కక్ష సాధింపు విధానాలను చేస్తున్న బిజెపి విధానాల పై ప్రచార ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.గతంలో ఎన్నడూ లేని విధంగా భారతీయ జనతా పార్టీ దేశ రాజకీయాలను కలుషితం చేస్తోందని దేశంలోని రాజ్యాంగ వ్యవస్థలను సైతం తమ గుప్పెట్లో పెట్టుకుని నడపాలని చూస్తున్నదని దీనిని దేశ ప్రజలందరూ వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ గత ఎన్నికలలో మన రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇస్తానని చెప్పి మాయమాటలతో మోసం చేసిన సంగతిని రాష్ట్ర ప్రజలు మర్చిపోలేదని ఆయన అన్నారు అటువంటి బిజెపి పార్టీకి రాష్ట్రంలో మరల ఎన్నికలలో నిలబడుటకు అవకాశం కల్పించిన నేటి అవకాశవాద కూటమి రాజకీయ పార్టీలు కచ్చితంగా మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన అన్నారు. బిజెపి అంటే అదొక పెద్ద మహా వృక్షమని ఆ వృక్షం కింద చిన్న మొక్కలను కూడా బ్రతకనివ్వదని మనం కళ్ళ ఎదురుగా చూస్తున్న శాస్త్రీయమైన విధానాన్ని మరిచిపోరాదన్నారు. అనేక రాష్ట్రాలలో బిజెపితో అంట కలిసిన వారు ఏమైనారో గుర్తు తెచ్చుకోవాలన్నారు. ఎవరి రాజకీయాలు వారికి ఉంటాయి. కానీ రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రజల చిరకాల కోరిక అయిన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేట్ పరం కాకుండా కేంద్రం నుండి రాష్ట్రానికి రావాల్సిన నిధులు రాబట్టుకుంటూ బిజెపిపై పోరాటం చేయనిదే ఫలితాలు సాధించలేరని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్న ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని టిడ్కో గృహాలను వెంటనే మరమత్తులు చేయించి మౌలిక వసతులు ఏర్పాటు చేసి అర్హులైన బాధితులు అందరికీ వెంటనే పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సిపిఐ నాయకులు నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, రాయబారం వందనం, పిన్నబోయిన వెంకటేశ్వర్లు, ఎ. పవన్ కుమార్, షేక్ చిన సుభాని,కె. మల్లికార్జున, షేక్ మస్తాన్, పోట్లూరి వెంకటేశ్వర్లు, కరీం బాషా, సైదావలి, మహబూబ్ ఖాన్, జల్లి వెంకటేశ్వర్లు, బి లక్ష్మయ్య, బూదాలమను, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లిలో రంజాన్ తోఫా పంపిణీ



**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** తాడేపల్లి నులకపేటలో రంజాన్ ను పురస్కరించుకొని మంగళగిరి గుడ్ విల్ ముస్లిం సంక్షేమ కమిటీ కన్వీనర్ మహమ్మద్ ఇబ్రహీం ఆధ్వర్యంలో ఆదివారం పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ హాజరై రంజాన్ తోఫా పంపిణీ చేశారు. 200 మంది ముస్లింలకు తోఫా అందజేశారు. అనంతరం పాతర్ల మాట్లాడుతూ ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ తరుపున రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు. చంద్రబాబు నాయుడు, లోకేష్ స్ఫూర్తిలతో ఇబ్రహీం 11 సంవత్సరాల నుండి గుడ్ విల్ ముస్లిం సంక్షేమ కమిటీ తరపున పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. నులకపేటలో తనతో ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ తోఫా అందజేయించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త సయ్యద్ అహ్మద్ అన్సారి, సయ్యద్ షాహినా దంపతులు, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మన్నెం రమేష్, టీడీపీ మైనార్టీ సెల్ నాయకులు షేక్ అయూబ్, సమీరా, సుభాని, బాజీ, ఇస్మాయిల్, అబ్దుల్లా, జిన్నా, ఎస్ హరిబాబు, షేక్ హసీనా తదితరులు పాల్గొన్నారు. తొలుత మత గురువు ఫయాజ్ (ఢిల్లీ) ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

# దేశవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో ప్రచార ఆందోళన కార్యక్రమం




**పెదకాకాని మేజర్ న్యూస్ :** సిపిఐ ఆధ్వర్యంలో ప్రచార ఆందోళన కార్యక్రమాలలో భాగంగా పెదకాకాని సిపిఐ కార్యాలయంలో భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ (బుజ్జి) మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల విడనాడాలని ప్రచార కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ,ప్రజా వ్యతిరేక విధానాల్ని పాల్పడుతూ, కార్పొరేట్ శక్తులకి నరేంద్ర మోడీ ఊడిగం చేస్తూ రాయితీలు కల్పిస్తూ, సామాన్య మధ్యతరగతి ప్రజల పైన పెనుబారాలు మోపుతూ,విద్య వైద్యం పేదలకు అందుబాటులో లేకుండా చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన సిపిఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా మార్చి 23 నుండి ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి వరకు దేశవ్యాప్తంగా ప్రచార ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని యావన్మంది ప్రజలు రైతులు కార్మికులు సిపిఐ చేసే పోరాటాల్లో భాగస్వామ్యులై ప్రజా కంటక ప్రభుత్వాల పైన పోరాటం నిర్వహించాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన భగత్ సుక్దేవ్ రాజు గురు లకు 94వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించడం జరిగింది కార్యక్రమంలో మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి అగ్రిగోల్డ్ బాధితుల సంఘం జిల్లా కార్యదర్శి కేతినేని అగస్టీన్,రామిశెట్టి శ్రీనివాసరావు,రెంటాల మోజేష్ బాబు,ఆర్దల కృష్ణమూర్తి, స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతో మరింత మమేకం అవ్వండి

**పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన మంత్రి మనోహర్**



**గుంటూరు మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయసాధనకు కృషి చేయటం ప్రతీ ఒక్కరికీ గర్వకారణమని రాష్ట్ర పౌర సరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. పార్టీ ఆవిర్భావ సభ విజయవంతం అవ్వటంలో అన్నీ తానై వ్యవహరించిన నాదెండ్ల మనోహర్ ను జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి కలిసి అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయేలా , లెక్కకందని, ఊహకందని స్థాయిలో ప్రజానీకం హాజరైన ఆవిర్భావ సభలో ఎటువంటి సమస్యలు కలగకుండా పక్కా ప్రణాళికతో సభ విజయవంతానికి అహరహం శ్రమించిన నాదెండ్ల మనోహర్ మాలాంటి ఎంతోమందికి ఆదర్శనీయులని ఆళ్ళ హరి అన్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ ను పార్టీ శ్రేణులు దుస్సాలువాతో ఘనంగా సన్మానించారు. ఇంతటి మహత్కార్యం ఏ ఒక్కరితోనే సాధ్యం కాదని అందరి సమిష్టి కృషితోనే సభ విజయవంతం అయిందని నాదెండ్ల మనోహర్ అన్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో జనసేన సాధించిన విజయంతో జనసైనికులపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ప్రజలు జనసేనపై ఎంతో నమ్మకంతో పెట్టుకున్నారని , వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు పార్టీ శ్రేణులు నిరంతరం శ్రమించాలన్నారు. ప్రజలతో మరింత మమేకమవ్వాలని జనసైనికులకు నాదెండ్ల పిలుపునిచ్చారు. నాదెండ్ల మనోహర్ నః కలిసిన వారిలో జనసేన నేతలు మెహబుబ్ బాషా, కొండూరు కిషోర్ , మిద్దె నాగరాజు , సాయి తదితరులున్నారు.

# వైద్య ఆరోగ్యశాఖ బలోపేతానికి ప్రభుత్వం కృషి : మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాష్ట్రంలో వైద్యారోగ్య శాఖను బలోపేతం చేసి ప్రాథమిక దశలోనే వ్యాధులను గుర్తించి నాణ్యమైన వైద్యసేవలను అందించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబసంక్షేమ, వైద్యావిద్యా శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఆదివారం గుంటూరు వైద్య కళాశాలలోని జింకానా ఆడిటోరియంలో గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి కార్డియాక్ మరియు కార్డియోథెరసిక్ విభాగంలో 100 సీఏబీజీఎస్ ప్రోసిజర్లు, 25000 క్యాథ్లాబ్ ప్రోసిజర్లు, 5000 పీటీసీఏ లు విజయవంతంగా పూర్తి చేసినందుకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్యవిద్యా శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు, శాసనసభ్యులు , మాజీ మంత్రి డా. కామినేని శ్రీనివాస్, కార్డియోథోరాసిక్ మరియు వాస్కులర్ సర్జన్ , హర్ట్, లంగ్ ట్రాన్స్ ప్లాంట్ సర్జన్ పద్మశ్రీ డా. ఆళ్ళ గోపాలకృష్ణ గోఖలే, ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు నంద కిషోర్ తో కలసి పాల్గొన్నారు. రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబసంక్షేమ, వైద్యావిద్యా శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలోని కార్డియాక్ మరియు కార్డియోథెరిసిక్ విభాగం రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ఆదర్శంగా తీసుకునేలా 600 బైపాస్ సర్జరీలు, మూడు గుండె మార్పిడి సర్జరీలు చేయటంలో బాగస్వాములైన వైద్యులను ఇతర సిబ్బందిని ప్రత్యేక అబినందిస్తున్నామన్నారు. దీనికి కార్డియోథోరాసిక్ మరియు వాస్కులర్ సర్జన్ , హర్ట్, లంగ్ ట్రాన్స్ ప్లాంట్ సర్జన్ పద్మశ్రీ డా. ఆళ్ళ గోపాలకృష్ణ గోఖలే 2015 మార్చి 18వ తేది పీపీపీ పద్ధతిలో జీజీహెచ్ లో కార్డియాక్ సర్జరీ ప్రారంభించటమే స్ఫూర్తి అన్నారు. సమాజానికి తనవంతుగా ఎంతో కొంత సేవా చేయాలన్న ఉద్దేశ్యంతోనే ప్రభుత్వ వైద్యాశాలలో డా. ఆళ్ళ గోపాల కృష్ణ గోఖలే వైద్యసేవలు ఉచితంగా అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలను అందించటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకారంతో అవసరమైన అన్ని కార్యక్రమాలను నిర్వహించటం జరుగుతుందన్నారు. గుండె జబ్బులతో ప్రజలు మృతి చెందకూడదని గుండెపోటు వచ్చిన వారికి గోల్డెన్ అవర్ ఇవ్వాల్సిన రూ.40వేల ఖరీదైన ఇంజక్షన్ ను అన్ని ప్రాథమిక వైద్యశాలలోను అందుబాటులో ఉంచి ఉచితంగా అందిస్తున్నా మన్నారు. రాష్ట్ర వైద్యారోగ్యశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం టీ కృష్ణబాబు మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రభుత్వ వైద్యశాలలో అత్యధునిక వైద్యసేవలు మెరుగ్గా అందుతున్నాయన్న భరోసా కల్పించేలా జీజీహెచ్ లోని గుండెజబ్బుల విభాగం వైద్యులు అందించిన సేవలకు గాను ఐఎంఏ సన్మాన కార్యక్రమం నిర్వహించటం అబినందనీయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నా లక్ష్యంతో రాష్ట్రంలోని 17 వైద్యకళాశాల ఆసుపత్రులలోను కార్డియాలజీ, న్యూరాలజీ, నెఫ్రాలజీ, న్యూరో సర్జరీ, అంకాలజీ తదితర సూపర్ స్పెషాలిటీలు విభాగాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రభుత్వ వైద్యశాలల అభివృద్ధికి రాష్ట్ర నిధులతో పాటు, కేంద్ర నిధులు తీసుకువస్తున్నారన్నారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి పూర్వ విద్యార్థులతో పాటు, నగరంలోని ప్రముఖుల ఆర్థిక సహాయంతో ఆసుపత్రికి అవసరమైన అత్యధునిక మౌలిక సౌకర్యాలు కల్పించటం జరుగుతుందన్నారు. వైద్యవిద్య చాలా ఖరీదైనది దీని కోసం ప్రభుత్వం సంవత్సరానికి రూ.12000 కోట్లు వరకు ఖర్చు చేస్తుందని, వైద్యులు సేవాభావంతో వైద్యసేవలు అందించాలన్నారు. గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ రానున్న ఐదు సంవత్సరాల్లో 75.000 ఎంబీబీఎస్ సీట్లు, 75,000 పీజీ సీట్లు దేశంలో అందుబాటులోకి తీసుకువస్తామని ప్రకటించినందున, భవిష్యత్తులో అన్ని ప్రాంతాల్లోను వైద్యులు అందుబాటులోకి వస్తారన్నారు. సమావేశంలో రాష్ట్రంలో ప్రభుత్వ వైద్యశాలలో నాణ్యమైన వైద్యసేవలు అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు.రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్యవిద్యా శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు, శాసనసభ్యులు , మాజీ మంత్రి డా. కామినేని శ్రీనివాస్, కార్డియోథోరాసిక్ మరియు వాస్కులర్ సర్జన్ , హర్ట్, లంగ్ ట్రాన్స్ ప్లాంట్ సర్జన్ పద్మశ్రీ డా. ఆళ్ళ గోపాలకృష్ణ గోఖలే, ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు నంద కిషోర్ జీజీహెచ్ కార్డియాక్ మరియు కార్డియోథెరసిక్ విభాగాధిపతి డా. హరికృష్ణ మూర్తి, అనస్తీయా విభాగాధిపతి డా. పోలయ్య, సీటీవీఎస్ విభాగం వైద్యులు, నర్సింగ్, ఇతర సిబ్బందిని ఘనంగా సన్మానించారు. సమావేశంలో గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. సుందరాచారి, గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రమణ యశస్వీ, ఐఎంఏ గుంటూరు జిల్లా అధ్యక్షులు వై సుబ్బారాయుడు, సెక్రటరీ డా. సాయి కృష్ణ, వైస్ ప్రసిడెంట్ డా. అమరలింగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ డా. రాధికా రాణి చంద్రా, వైద్యావిద్యార్థుల, నర్సింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘ సభ్యులకు అక్షరాసులుగా చేయడం



**పెదకాకాని, మేజర్ న్యూస్ :** ఉల్లాస్,నవభారత సాక్షరతా కార్యక్రమంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త భాగస్వామ్యంతో గత నవంబరు నుండి 15 సంవత్సరాల పైబడిన నిరక్షరాశులయిన స్వయం సహాయక సంఘ సభ్యులకు చదవడం, రాయడం, లెక్కల చేయడం వంటి కార్యక్రమాలను గ్రూపులోని విద్యావంతులైన మహిళలచే నేర్పిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం ఫౌండేషన్ లెటరసి అండ్ న్యూమరసి అసెస్మెంట్ టెస్ట్ అంగన్వాడి సెంటర్లో నిర్వహించినట్లు తెలిపారు. ఇన్విజిలేటర్లగా అంగనవాడి టీచర్ల నిర్వహించారు. ఈ ప్లాట్ పరీక్షకు పరిశీలకులుగా కేంద్రం నుండి కులదీప్ కుమార్, సీనియర్ కన్సల్టెంట్ మినిస్ట్రీస్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఢిల్లీ, వయోజన విద్యా డిప్యూటీ డైరెక్టర్ బి. జగన్మోహన్ రావు, సూపర్వైజర్ ఓ.శిరీష, పెదకాకాని ఏపీఎం బచ్చల రాజు, పెదకాకాని గ్రామంలోని పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. సీసీలుగా గోపి, కనకారావు, యానిమేటర్ హేమలత పాల్గొన్నారు.

## మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తి కేసు

**తెనాలి, మేజర్ న్యూస్ :** మొబైల్ షోరూమ్‌లో క్యాషియర్‌గా పనిచేస్తున్న మహిళతో మేనేజర్ అసభ్యంగా ప్రవర్తించడంపై కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పట్టణానికి చెందిన యర్రంశెట్టి రాణి బోస్‌రోడ్డులోని ఓ మొబైల్ షోరూమ్‌లో క్యాషియర్‌గా పని చేస్తోంది. షోరూమ్ మేనేజర్ వంశీ తనతో అసభ్యంగా ప్రవర్తించాడంటూ ఆమె పోలీసులను ఆశ్రయించగా వన్‌టౌన్ పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు.

## వితంతు మహిళలకు కూటమి సర్కారు తీపికబురు..



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లోని వితంతు మహిళలకు కూటమి ప్రభుత్వం తీపి కబురు ప్రకటించింది. ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే వెయ్యి రూపాయలు పెన్షన్లను పెంచారు సీఎం చంద్రబాబు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు దాటినా.. కొత్త ఫించన్లు మాత్రం ఇంత వరకు మంజూరు కాలేదు. కానీ మరోవైపు అనర్హుల తొలగింపు ప్రక్రియ మాత్రం కొనసాగుతోంది. దీంతో కొత్త పింఛన్లను ప్రభుత్వం ఎప్పుడెప్పుడు స్వీకరిస్తుందా అని ఎంతోమంది ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే కొత్త పింఛన్ల మంజూరుకు సంబంధించి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలోని 93 వేల మంది వితంతువులకు మే నెల నుంచి కొత్తగా పింఛన్లు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ విషయాన్ని ఆదివారం ఓ సభలో వెల్లడించారు. రాష్ట్రంలో కొత్తగా దాదాపు 5 లక్షల మంది పింఛన్‌లకు అర్హులుగా ఉన్నారని.. వారందరికీ త్వరలోనే మంజూరు చేస్తామని ఆయన పేర్కొన్నారు.

**ఏపీలో వితంతు మహిళలకు కూటమి సర్కారు తీపికబురు..**

ఇక రీసెంట్ గానే అసెంబ్లీ వేదికగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 50 ఏళ్లకే రూ. 4 వేల చొప్పున పెన్షన్ ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచడానికి ఐదేళ్లు టైమ్ తీసుకుంటే.. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన వెంటనే వెయ్యి రూపాయలు పెంచామని గుర్తు చేశారు. ప్రస్తుతం అనర్హుల పెన్షన్లనే తొలగిస్తున్నామని క్లారిటీ ఇచ్చారు. అంతే కాకుండా రాష్ట్రంలో 50 నుండి 60 ఏళ్ల మధ్య ఉన్న వారు దాదాపు 15 లక్షలుగా ఉన్నట్లు గుర్తించారు. అయితే వారికి పింఛను అందజేసే విధానం పైన ఒక కార్యాచరణ రూపొందించాలని ముఖ్యమంత్రి ఇప్పటికే నిర్దేశించారు. ఇందు కోసం అధికారులు, మంత్రులకు కూడా బాధ్యతలు కేటాయించారు. ఇక ఇప్పుడు మంత్రి ప్రకటనతో త్వరలోనే రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 50 ఏళ్లకే రూ. 4 వేల చొప్పున పెన్షన్ ఇవ్వడం గ్యారంటీ అని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మానవతా విలువలకు అద్దం పట్టే పండుగ రంజాన్







**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, దాచేపల్లి టౌన్ లో ఆదివారం "జామియ పెద్ద మసీదులో దాచేపల్లి మండల తెలుగు యువత అధ్యక్షుడు నయబ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా ఆదివారం రోజా విరమణ నమాజ్ కార్యక్రమాల్లో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు., ముస్లిం సోదరులను ఉద్దేశించి ఎమ్మెల్యే యర పతినేని. మాట్లాడుతూ రంజాన్ పండుగ సర్వమత ప్రజలకు ఆదర్శమని చెప్పారు. ముస్లిం సోదరులకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం సోదరులకు రూ. లక్ష ను యరపతినేని ప్రకటించారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతి, అభివృద్ధి ఎన్డీఏ కూటముతోనే సాధ్యమన్నార, తాను మొట్టమొదటిసారిగా 1994లో ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు ముస్లిం మైనార్టీ సోదరులు అనేక సమస్యలతో నా దగ్గరికి వచ్చారని సాధ్యమైనంత వరకు సమస్యలను నేను పరిష్కరించడం జరిగిందని దాచేపల్లి ముస్లిం మైనార్టీ సోదరులకు బరియల్ గ్రౌండ్ కి హైవే మీద నుంచి వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉందని తప్పనిసరిగా సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మనందరం కలిసి అన్నదమ్ముల్లాగా ముందుకెళ్లాలని కోరారు. దాచేపల్లి అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తానని దాచేపల్లి కి 40 కోట్లు మంజూరు చేయించానని, మున్సిపాలిటీ అభివృద్ధిలో ఎన్డీఏ కూటమి ముందుంటుందని తెలిపారు. తెలుగు యువత నయబ్ అబ్దుల్లా ఆధ్వర్యంలో కన్నుల పండుగగా 5000 వేల మందికి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపట్టడం అభినందనీయం అన్నారు. పవిత్ర రంజాన్ మాసం మానవతా విలువలను చాటి ఈ సందర్భంగా ఉపవాసం ఉంటున్న ముస్లిం సోదరీ సోదరీమణులకు దాచేపల్లి టౌన్ జడ్పీహెచ్ హై స్కూల్ ఎదురుగా ఉన్న గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా వున్న స్థలంలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఇఫ్తార్ విందు ను ఏర్పాటు చేశారు. దాచేపల్లి మండల తెలుగు యువత అధ్యక్షులు షేక్ నయబ్ అబ్దుల్లా, ముస్లీం మైనారిటీ సోదరుల ఆధ్వర్యంలో ఈ విందు ఏర్పాటు చేశారు. ఈ "ఇఫ్తార్ విందు" కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, పలువురు తెదేపా నేతలు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఇమామ్ లకు, మౌజాంలకు గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షేక్ టీపు బుడే మార్గస్ మజీద్ గామౌజన్ కి రూ.30, వేలు అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులుకూరి కాంతారావు, బెల్లంకొండ బద్రి, తంగెటళ్ళ శ్రీనివాసరావు, నర్రా పుల్లయ్య, నెల్లూరు రామకోటయ్య, అక్కినపల్లి బాలయ్య, సొసైటీ నారాయణ, పగడాల భాస్కరరావు , గార్లపాటి రెహమాన్, చింతపల్లి హసన్ అహ్మద్, చికెన్ జానీ భాష, షేక్ వలి, కూరాకుల నాగేశ్వరరావు, పూసల హఫీస్, షేక్ తుల్లా, ముశ్యం శ్రీనివాసరావు, మామిడి చంద్రశేఖర్ రావు, రుద్రాల అచ్చారావు, చిలుముల దుర్గారావు, ముస్లిం మైనార్టీ సోదరులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



## నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | | |
|---|---|---|
| పి. బాలు (చిన కొండయ్య)<br>బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.<br>సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు<br>గుంటూరు జిల్లా ఇన్‌చార్జి<br>సెల్ : 9959426987 | ఆర్.ధాపుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)<br>స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.<br>సెల్ : 8897455466 |
| ఎం.ఏడుకొండలు<br>సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి<br>సెల్ : 9030880455 | జి.హిరన్మాయి(కన్నల్)<br>నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి<br>జిల్లా క్రైమ్ రిపోర్టర్ | చెట్టిపోగు కాశి<br>దాచేపల్లి రిపోర్టర్<br>సెల్ : 9963343327 |

| | | | |
|---|---|---|---|
| శేషగిరి రాజు<br>మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 8341408201 | వై.ఏసుబాబు<br>గురజాల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు<br>సత్తెనపల్లి రిపోర్టర్<br>సెల్ : 9866246951 | చెవుల రంగారావు<br>మెడికల్ రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 9490544635 |
| యం.కృష్ణ<br>మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9393309149 | వి.రవికుమార్<br>తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 99083 38200 | డి. చైతన్య<br>వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9381968453 | జి.ఏలియా<br>ముప్పాళ్ళ రిపోర్టర్<br>సెల్ : 9392231959 |
| వి.వెంకటరెడ్డి<br>బొల్లాపల్లి రిపోర్టర్<br>సెల్ : 80191 99991 | బి.సాంబశివరావు<br>రాజుపాలెం రిపోర్టర్<br>సెల్ : 9949382676 | రమేష్<br>దుగ్గిరాల రిపోర్టర్<br>సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు<br>పెదకాకాని రిపోర్టర్<br>సెల్ : 9948175840 |
| కె.నాగరాజు<br>రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 7799881000 | డి.రమేష్<br>ఈపూరు రిపోర్టర్<br>సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ<br>నూజెండ్ల రిపోర్టర్<br>సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్<br>శావల్యాపురం రిపోర్టర్<br>సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి<br>నరసరావుపేట మెడికల్ రిపోర్టర్<br>సెల్ : 9849134987 | పి.మణికంఠ<br>మాచర్లటౌన్ రిపోర్టర్<br>సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్<br>మాచర్ల క్రైం రిపోర్టర్<br>సెల్ : 9989124898 | పి.వెంకటేశ్వర్లు<br>దుర్గి రిపోర్టర్<br>సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్<br>వెల్దుర్తి రిపోర్టర్<br>సెల్ : 9912818723 | ఎస్.విజయభాస్కర్<br>గుంటూరు రిపోర్టర్<br>సెల్ : 9440822538 | షేక్ నాగూర్<br>నకరికల్లు రిపోర్టర్<br>సెల్ : 98489 26300 | ఎం.కోటేశ్వరరావు<br>మాచవరం రిపోర్టర్<br>సెల్ : 6303775169 |
| డి.మల్లికార్జునరావు<br>యడ్లపాడు రిపోర్టర్<br>సెల్ : 8309237441 | పి.ఆనంద్<br>వినుకొండ రూరల్ రిపోర్టర్<br>సెల్ : 8125125239 | నాగరాజు<br>మంగళగిరి టౌన్ రిపోర్టర్<br>సెల్ : 9032258913 | రమేష్<br>నరసరావుపేట రూరల్ రిపోర్టర్<br>సెల్ : 7075942600 |
| తేళ్ల రవీంద్రబాబు<br>గుంటూరు రిపోర్టర్<br>సెల్ : 7396234032 | | | |

"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.